# సిలువ ఎదుట నిలిచిన స్త్రీలు

యోహాను జాబితా ప్రకారం, క్రీస్తు సిలువపై నిలిచిన తొలి మూడు గంటల కాలంలో, ఈ క్రింద పేర్కొనబడిన స్త్రీలు "సిలువ చెంత నిలిచియున్నారు": "ఆయన తల్లియు, ఆయన తల్లి సహోదరియు, క్లోపా భార్యయైన మరియయు, మగ్దలేనే మరియయు" (యోహాను 19:25). "క్లోపా భార్యయైన మరియ" యేసు తల్లియైన మరియకు సోదరియై ఉండవచ్చు. అయితే వారిద్దరూ వేర్వేరు వ్యక్తులు అన్న విషయం మనం గమనించాలి. దాని నిర్ధారణకు గాను J. W. McGarvey పలు కారణాలను యిస్తున్నాడు. వాటిలో కొన్ని ఈ క్రింద చూపబడ్డాయి.[1] (1) మరియ – అనే పేరు యిద్దరు అక్కచెల్లెండ్రకు ఉండకపోవచ్చు. (2) "నలుగురు స్త్రీలను" యోహాను పేర్కొన్నాడు. వారిలో యిద్దరు ప్రభువుకు బంధువులు, మరి యిద్దరు బంధుత్వం లేనివారు. అయితే "బంధుత్వమున్నవారి పేర్లు చెప్పబడలేదు, బంధుత్వం లేనివారి పేర్లు మాత్రం చెప్పబడ్డాయి. హెబ్రీ రచయితలు తరచుగా యిలాటి సమాంతరాలను వినియోగిస్తారు."[2] (3) మరియ సహోదరి పేరు చెప్పకపోవడం, యోహాను తన కుటుంబానికి సంబంధించిన వారెవ్వరి పేర్లూ ప్రస్తావించని అతని అలవాటుకు సరిపోతుంది (యోహాను తన పేరుగాని, తన సహోదరుని పేరుగాని, తన తల్లి పేరుగాని; కనీసం ప్రభువు తల్లి పేరుగాని అతడు ఈ రచనలో ప్రస్తావించినట్టు లేదు, ఆమె అతనికి ఆంటి అయ్యే ఉండవచ్చు.) నలుగురు స్త్రీలను యోహాను సూచించినట్టు మనం తీర్మానిస్తాం.

క్రీస్తు సిలువపై నిలిచిన చివరి మూడు గంటల కాలంలో – క్రీస్తు తల్లిని తీసికొని పోయిన మీదట (యోహాను 19:26, 27) – ముగ్గురు స్త్రీలు సిలువ యెదుట యింకను నిలిచియున్నట్టున్నారు, వారు తక్కిన వారితో కలిసి "దూరమునుండి చూచుచుండిరి" (మత్తయి 27:55; మార్కు 15:40). ఈ స్త్రీలను గూర్చి మత్తయి యిచ్చిన జాబితా యిలా ఉంది: "వారిలో మగ్దలేనే మరియయు యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు, జెబెదయ కుమారుల తల్లియు ఉండిరి" (మత్తయి 27:56). మార్కు యిలా సూచిస్తున్నాడు: "వారిలో మగ్దలేనే మరియయు, చిన్న యాకోబు యోసే అనువారి తల్లియైన మరియయు సలోమేయు ఉండిరి" (మార్కు 15:40). మత్తయి మార్కుల జాబితాలలోని రెండు పేర్లు ఒకే రకంగా ఉన్నాయి: వారు, మగ్దలేనే మరియ, చిన్న యాకోబు, యోసే (యోసేపు) అనువారి తల్లియైన మరియ. దీనిని బట్టి "సలోమే" అని మార్కులో చెప్పబడింది, జెబెదయ కుమారుల తల్లియని మత్తయిలో చెప్పబడినదై యుండాలి. అంటే, సలోమే యాకోబు యోహానుల తల్లియైయుండాలి.

మగ్దలేనే మరియ ముందుగా చూచిన యోహాను జాబితాలోను, తరువాత చూచిన మత్తయి మార్కు జాబితాల్లోను ఉన్నందున, ఈ మూడు జాబితాలు ఆ స్త్రీలనే సూచిస్తున్నట్టు పండితులు భావించారు. ఇది నిజమైతే, ముందుగా వచ్చిన తీర్మానాలను మనస్సులో

ఉంచుకొని, యిక్కడ పట్టికలో పోలికలు తెలుస్తాయి:

| ***యోహాను జాబితా*** | ***మత్తయి, మార్కుల జాబితా*** |
|---|---|
| యేసు తల్లియైన మరియ | (దృశ్యంలోనుండి వెడలిపోయింది) |
| యేసు తల్లికి సహోదరి | జెబెదయ భార్యయైన సలోమె |
| క్లోపా భార్యయైన మరియ | యాకోబు యోసే అనువారి |
| మగ్దలేనే మరియ | మగ్దలేనే మరియ తల్లి |

ఇంకను "అనేకమంది స్త్రీలు" అక్కడ ఉన్నందున (మార్కు 15:41), యేసు తల్లియైన మరియకు సహోదరి సలోమెయని మూఢంగా ఒకడు అనకపోయినా, అలా అనడానికి బలమైన అవకాశం ఉంది. ముందుగా గమనించినట్టే, యాకోబు యోహానులనేవారు యేసు సోదరి సంతానం కావచ్చు.

---

సూచనలు

[1]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 225. [2]Ibid.